

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలంటూ ఎమ్మెల్యేకు వినతి

మహమ్మదాబాద్: సమాజానికి సేవలు అందిస్తూ సమాజానికి ప్రభుత్వానికి వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని సోమవారం మహమ్మదాబాద్ మండల జర్నలిస్టులు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డికి వినతిపత్రం అందించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే స్థానిక తహసిల్దార్ ఆంజనేయులు, జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సర్పంచ్ పార్వతమ్మ రాజేశ్వర్, మాజీ సర్పంచ్ రామ్ లాల్ సమక్షంలో జర్నలిస్టు ఇండ్ల తలపై చర్చించి 15 రోజుల్లో మండల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని తహసీల్దార్ ఆంజనేయులుకు సూచించారు. త్వరలో అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,మహమ్మదాబాద్ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షపతి,గండీడ్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యనాయక్, పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 బుధవారం 21 జూన్ 2023

ఉత్తమ గ్రామ పంచాయతీగా మునిమోక్షం

నవతెలంగాణ - హన్వాద



మండల పరిధిలోని మునిమోక్షం గ్రామానికి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు దక్కింది. నేడు హైదరాబాదు లోని రవీంద్రభారతిలో దశాబ్ది ఉత్స వాలల్లో భాగంగా హరి తోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి డిప్యూటీ సీఎం మహమూద్ అలీ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములమ్మ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి ఈ అవార్డును అందుకున్నారు.

కందనూలు బరిలో ఉద్దండులు

- టీఆర్ఎస్ నుంచి మర్రికే చాన్స్
- కాంగ్రెస్ నుండి పోటీ పడుతున్న ఉద్దండులు
- బీజేపి నుంచి దిలీప్‌కే అవకాశం
- పోటీకి సై అంటున్న బీఎస్పీ, జనసేన,



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి నాగర్‌కర్నూల్ నుంచి రాజకీయ పార్టీలన్నీ పోటి పెట్టే యోచనలో ఉన్నాయి. అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలన్నీ ఎన్నికలకు సిద్ధమౌతున్నాయి. అధికార బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌కు చెందిన నాయకులు అత్యంత ప్రతిష్టాత్మకంగా బరిలో నిలబడెందుకు ఎత్తులకుపై ఎత్తులు వేస్తున్నాయి. ఇక బీజేపీ బీఎస్పీ,జనసేన పార్టీలకు చెందిన నాయకులు సైతం అధికార బీఆర్ఎస్‌కు చెక్ పెట్టేందుకు వ్యూహం పన్నుతున్నారు.వామపక్షాలు మాత్రం తమ దైన శైలిలో ఉద్యమాలకు పదును పెడుతూ... మత తత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

2018లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్‌కు మర్రి జనార్ధన్‌రెడ్డి 50 వేల పై చిలుకు ఓట్లతో గెలుపొందారు.2014లోనూ... స్వల్ప మేజార్టీ విజయం సాదించారు. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలనే ఊపుతో ఉన్నారు. 2018లో జరిగిన ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్సీ కూచుకుళ్ల ధామధర్‌రెడ్డి మర్రికి మద్దతు ఇచ్చారు. ఈసారి కూచుకుళ్ల దామోధర్‌రెడ్డికి మర్రిజనార్ధన్‌రెడ్డి మద్య తేడాలు వచ్చాయి. ఈసారి మర్రికి వ్యక్తిగత పలుకుబడితో పాటు పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఆయన గెలుపుకు దోహదం చేస్తాయని పలువురి అంటున్నారు. అయితే పార్టీలోనే అయనకు బాగా వ్యతిరేకత ఉందని కార్యకర్తలే అంటున్నారు. ఈసారి గెలుపోటమలు ఎలా ఉంటాయో మనుముందు తెలుస్తోంది. ఇక జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. వయోభారంతో ఉన్నా... ఈ ఒక్కసారి బరిలో నిలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేస్తున్నారు.రాజకీయ జీవితం కంటే ముందు ఆయన డాక్టర్‌గా అనేక మందికి ఉచిత వైద్యం అందించి ప్రజలకు దగ్గరయ్యారు. 30 ఏళ్ల రాజకీయ జీవితంలోనూ... అనేక పథకాలు అమలు చేసిన పేరుంది. వైద్యపరంగానూ... ప్రజల ఆశీస్సులున్నాయి. అయితే మర్రిని డీకోవాలంటే ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోధర్‌రెడ్డి సహకరిస్తే...గెలుపు సునాయసమని ప్రజలు చర్చించుకుంటున్నారు.మర్రికి సమ ఉజ్జి అయిన కూచుకుళ్ల దామోధర్‌రెడ్డి కుమారుడు రాజేష్‌రెడ్డి పోటీలో ఉంటే మర్రికి చెక్‌పెట్టే అవకాశాలున్నాయి. ఇద్దరు సీనియర్ నాయకులు రాజీ పడితే కాంగ్రెస్ విజయం నల్లేరు మీద నడకే అని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో జరిగిన ఎన్నికల్లో బీజేపికి మూడు వేల ఓట్లకు మించి రాలేదు. ముఖ్యంగా ఈమద్య బీజేపీ అవలంబిస్తున్న విధానాల పట్ల ముస్లీంలు గుర్రుగా ఉన్నారు. ప్రజాసామిక, లౌకిక వాదులు బిజేపి విధానాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. అనేక ప్రతికూల వావావరణంతో బీజేపీ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. బీఎస్పీ ఈమద్యకాలంలో ప్రజా సమస్యల పట్ల మాట్లాడుతున్నారు.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర బాద్యతలు చేపట్టిన తర్వాత ప్రజలలో కదిలిక ఏర్పడింది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీ, సామాజిక వర్గాల్లో ఆధరణ పెరిగింది. ఈసారి ఎన్నికల్లో ఓట్లను భారీగా చీల్చే అవకాశాలున్నాయి. ఇక జనసేన, జన సమితి లు ప్రజలలోకి వచ్చే ప్రయత్నాలు చేస్తున్నాయి. అందరు కలిసి ఉమ్మడి అభ్యర్థిని నిలబెడితే కొంత రాజకీయంగా బీఆర్ఎస్‌కు దెబ్బ తగులుతోంది. అయితే రాజకీయ పార్టీలు ప్రజా సమస్యలను గాలికి వదిలి పెట్టి రాజకీయాలు చేయడంతో ప్రజలు దూరం అవుతున్నారు. వామపక్షాలు ప్రజాసమస్యలే ఎజెండా పనిచేస్తున్నాయి. ఉద్యోగులు,కార్మికులు,రైతులు, వ్యవసాయ కార్మికులు ఇలా అనేక రంగాల వారిని చైతన్యం కల్గించి ఉద్యమాలకు సిద్ధమౌతున్నారు.

మన్యంకొండలో బడ్జెట్ హెూటల్ : మంత్రి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ రూరల్ మండల పరిధిలో మన్యంకొండ స్టేజ్ సమీపంలో రూ.15 కోట్లతో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వర హరిత హెూటల్ మరియు శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపం నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గతంలో మన్యంకొండ పుణ్యక్షేత్రం వద్ద కనీస సదుపాయాలు లేక భక్తులు తీవ్రంగా ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. స్నానపు గదులు, మరుగుదొడ్లు లేక భక్తులు అనేక అవస్థలు పడే పరిస్థితి ఉండేది తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చి కోనేరులో పుణ్యస్నానాలు చేసి వెళ్లిన తర్వాత అనేకమంది రోగాల బారిన పడేవారు అని వారు తెలిపారు. అత్యంత పవిత్రమైన స్థలంలో సౌకర్యాలు లేమి భక్తులను తీవ్రంగా ఉండేదన్నారు. ఏ కృష్ణా నదిలో అయితే స్వామివారి విగ్రహం లభించిందో... అదే కృష్ణానది జలాన్ని కొండమీదకు తరలించి స్వామి వారిని అభిషేకం చేస్తున్నామనితెలిపారు.భక్తులంతా పవిత్రమైన కృష్ణానది జలంలో పుణ్యస్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకుంటున్నారు. భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే కొండమీద వసతి గదులు ఏర్పాటు చేశాం. అలివేలు మంగ దేవాలయం వద్ద కళ్యాణ మండపం నిర్మించుకున్నామన్నారు. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ తదితర దూరప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున మన్యంకొండకు వస్తున్నారు. భక్తులందరి సౌకర్యార్థం జాతీయ రహదారి పక్కనే మన్యంకొండ స్టేజి సమీపంలో అలివేలు మంగ దేవాలయం పక్కన రూ. 15 కోట్లతో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వర హరిత హెూటల్ మరియు శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపం నిర్మాణ పనులకు భూమి పూజ చేసుకున్నాం. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి రోప్ వేను మన్యంకొండ వద్ద త్వరలో పనులు చేపట్టి ఏడాదిలోపు పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్గౌడ్ ఎంపీపీ సుధాశ్రీ, జడ్పిటిసి వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ అనిత, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ నరసింహారెడ్డి, సర్పంచ్ చంద్రకళ, నాయకులు రవీందర్ రెడ్డి, చెరుకుపల్లి రాజేశ్వర్, రాఘవేందర్ గౌడ్, వెంకటస్వామి పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య నేర్పాలి : సర్పంచ్

మిడ్జిల్ : ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్న పేద విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన ఉపాధ్యాయులు విద్య నేర్పాలని ప్రభుత్వ బడుల బలు పేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని సర్పంచ్ నారా యణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బోయినపల్లి జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు విద్యా కమిటీ చైర్మన్ బంగారయ్యతో కలిసి పంపిణీ చేశారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు విద్యార్థుల తల్లిదండ్రులు, ,పాఠశాల ప్రధానో పాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కుష్టి రహిత సమాజం కోసం కృషి

మహబూబ్ నగర్ : జిల్లాలో కుష్టి రైత సమాజం కోసం కృషి చేస్తున్నట్లు డాక్టర్ రాహుల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మోతీ నగర్ లో ఇంటింటి సర్వే నిర్వహించారు. అక్కడి ప్రజలతో ముఖాముఖిగా చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కుష్టి వ్యాధి సోకిన వారి పట్ల ఎవరు వివక్ష చూపించరాదని తెలిపారు. ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స అందిస్తే నివారించే అవకాశం ఉందన్నారు. అందరూ ఈ అవగాహన పెంచుకొని డాక్టర్లతో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ వెంకటేశ్వర్ రావ్ హనుమంత అనురాధ ప్రజలు పాల్గొన్నారు.

పోలీస్ కానిస్టేబుల్,ఎస్సై అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లా నుండి ఎస్సై , కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు వ్రాత పరీక్షా అర్హత పొందిన అభ్యర్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కొనసాగుతుంది. మంగళవారం 6వరోజు జిల్లా పరిధిలో మొత్తం 500 మంది అభ్యర్థులకు గాను 457 మంది అభ్యర్థులు హాజరైనట్లు జిల్లా ఎస్పీ కే నరసింహ తెలిపారు. 457 మంది అభ్యర్థులకు ధ్రువపత్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ పరిశీలన కార్యక్రమములో అదనపు ఎస్ పి రాములు, ఏ.ఓ రుక్మిణి బాయి, సాయుధ దళ డి.ఎస్పీ శ్రీ శ్రీనివాసులు, సుపెరింటెంట్ యెహెూవా దాస్, ఐటీ సెల్ సిబ్బంది, పరిపాలన విభాగం సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

మైనార్టీలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కేసీఆర్

మహబూబ్ నగర్ : మైనార్టీలకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ విస్మరించారని రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా సోహైల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ పేరుతో కేసీఆర్ మైనార్టీలను మోసం చేసినట్లు విమర్శించారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలు, రిజర్వేషన్లపై కేసీఆర్ తీరును ఎండగడుతూ పవర్ ప్రజెంటేషన్ ద్వారా గ్రామాల్లోకి తీసుకెళతామని అన్నారు. రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. జూలై చివరివారంలో మైనార్టీ విభాగం నాయకులతో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రియాంకగాంధీ పాల్గొంటారని తెలిపారు. మైనార్టీ విభాగం జాతీయ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ ఘడి సమావేశాన్ని జిల్లాలో వచ్చేనెలలో నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో మైనార్టీల సంక్షేమానికి కృషి చేసినట్లు తెలిపారు. సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు జహీర్ అఖ్తర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత. సీనియర్ నేత చంద్రకుమార్ గౌడ్, పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షులు అజ్మత్ అలీ, నాయకులు అన్వర్ పాషా, బెక్కరి అనిత, లక్ష్మణ్ యాదవ్, పీర్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా మైనార్టీ విభాగం సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా సోహెల్ దిశా నిర్దేశం చేశారు.

జర్నలిస్టుకు అండగా ఉంటాం

మిడ్జిల్ : నవతెలంగాణ విలేఖరి రాజేష్ కుమార్‌కు చేయూత సభ్యులు అండగా ఉంటామని అన్నారు. మే 14న తేదీన బైక్ పై నుంచి కిందపడి ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న నవతెలంగాణ విలేఖరి రాజేష్ కుమార్ ను చేయూత సభ్యులు మంగళవారం వాడియాల గ్రామంలో ఆయన నివాసంలో పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత సభ్యులు కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ శివప్రసాద్, బాబా, రాఘవేందర్ రెడ్డి, రవీందర్ గౌడ్, వెంకటయ్య గౌడ్ ,వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

పేదలకు ఇల్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీఐటీయూ, ఐద్వా



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పట్టణంలోని నిరు పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఐద్వా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ , సిఐటియు టౌన్ నాయకులు జి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఐద్వా (ప్రజా సంఘాల పోరాట వేదిక) టౌన్ కేంద్రంలోని హనుమాన్ పుర,అబీబ్ నగర్ కాలనీలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చలేదన్నారు. ఒకే కుటుంబంలో ఎక్కువ మంది చిన్నచిన్న ఇండ్లలో ఉంటున్నారని పెళ్లయిన కుటుంబాలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి ఉన్నదని అన్నారు టౌన్ లో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించిన పంపిణీ అర్హులైన వాళ్లకి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ఇండ్ల స్థలాల పంపిణీ జీవోను రద్దు చేసిందని దానిని వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు మహబూబ్నగర్ టౌన్ కేంద్రంలో ప్రభుత్వం ఇండ్ల పట్టాలి ఇచ్చి మళ్లీ వాపస్ తీసుకున్నది ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో వందల ఎకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉన్నదని ఆ భూములలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు గృహలక్ష్మి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సభ్యులు గౌసియా బేగం, తస్లీన్ బేగం,మామూలుపాషా, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

నవ తెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్దయపల్లి,షెరిగుడ ప్రాథమిక పాఠశాలలో అదే విధంగా అంగన్వాడీ కేంద్రాలలో, పెద్దయపల్లి నివాసి అయిన అల్లం చెంద్రయ్య మంగళవారం నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్‌లు, పలకలు పంపిణి చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇప్పనూరు శంకర్ సభ్యులు సమివుల్ల, శిరీష వేణు, లింగం,వెంకటమ్మ గ్రామ ముఖ్యులు నరేందర్ రెడ్డి, సీతారాములు, బాలరాజ్, నసీర్, రెండు గ్రామాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానికా సైద్ధాంతిక రాజకీయ శిక్షణ తరగతులను జూన్ 26. 27. 28. జరుగు తరగతులను జయప్రదం చెయ్యాలని రాస్తా సహకార దర్శి సి.రాజు కోరారు. మంగళవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశా లలో ఏఐఎస్ఎఫ్ శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను చైతన్య పరచడం కోసం ఈనెల మూడు రోజులపాటు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్లో రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక, సైదాంతిక, రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే లక్ష్మణ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ విద్యార్థి విద్యార్థినిలు రవి, జ్యోతి, రమ్య, యమునా, ఉమా, సౌజన్య, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఏడాదైనా భర్తీ కానీ ఆసుపత్రి కార్మికుల సంఖ్య



మహబూబ్‌నగర్ : బాధ్యతలు చేపట్టి ఏడాది కావస్తున్న టెండర్ అగ్రిమెంట్ గైడ్లైన్స్ ప్రకారం శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికుల పూర్తి స్థాయిలో పోస్టులు భర్తీ చేయకపోవడం గమనార్హం అని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియం (ఏఐటీయూసీ) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి.సురేష్ అన్నారు.ఓటీల రెండు నెలల పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని, టెండర్ గైడ్లెన్స్ ప్రకారం కార్మికుల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ప్రభుత్వ నిబంధన ఉల్లంఘిస్తూ వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడుతున్న సాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఎదుట కార్మికులు భోజన విరామ సమయంలో నిరసన ధర్నా చేపట్టడం జరిగింది. అనంతరం ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ లక్ష్మణ్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నేతలు కార్మికులు బి.చెన్నయ్య,బాలకోటి, దేవానంద్, శ్రీనివాసరెడ్డి, యాదయ్య, రాఘవేందర్, వసంత, నాగలక్ష్మి, సత్యమ్మ,శిరీష,లక్ష్మి, సంధ్య, సబిత పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతంలో ఇంజనీరింగ్ విద్య అందించడం అభినందనీయం : మంత్రి



మహబూబ్ నగర్‌లో..

మహబూబ్ నగర్ : గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు ఎదో ఒకటి చేయాలని ఇక్కడ ఇంజ నీరింగ్ కళాశాల స్థాపించడం అభినంద నీయమని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా,సాంస్కృతిక శాఖ మంత్రి డా. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్స వాల సందర్భంగా మంగళవారం విద్య దినోత్సవం పురస్కరించుకొని జయప్రకాశ్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రసం గించారు. ఈ సందర్భంగా డ్రోన్ వర్క్ షాప్ ను సందర్శించారు. విద్యార్థులు ప్రాక్టికల్ గా ఆలోచిస్తే ముందుకు సాగుతారని మార్కులు ముఖ్యం కాదని తెలిపారు. డ్రోన్ల ద్వారా ప్రతి ఒకటి రవాణా సరఫరాకు ఉపయోగప డుతుందనిన్నారు. మనిషి కన్న 100 రెట్లు డ్రోన్లు పని చేస్తాయన్నారు. ట్రాఫిక్ కష్టాలు చెక్ పెట్టడానికి, ట్రాఫిక్ అంత రాయం లేకుండా చూడటానికి డ్రోన్లు పని చేస్తాయని భవిష్యత్లో డ్రోన్ల ద్వారా ప్రతిదీ వినియోగిస్తారని తెలిపారు.మేము జర్మనీ పర్యటన వెళ్ళినపుడు అక్కడ పూర్వ విద్యార్థులు కలిశారని మహబూబ్నగర్‌లో అమర్ రాజ బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటు చేయడం అక్కడ జాబ్ చేసే వారు సంతోషించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రాక్టికల్ గా తయారీ చేసిన డ్రోన్లను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రవి కుమార్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ శ్రీ రాజేశ్వర్ గౌడ్, జిల్లా గొర్ల కపార్ల సంగం అధ్యక్షుడు శ్రీ శాంతన్న యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ డా. సుజీవాన్ కుమార్ కళాశాల కార్యదర్శి వెంకటరామరావు చెరుకుపల్లి రాజేష్, సుధశ్రీ, వైస్ అనిత , నాయకులు రవిందర్ రెడ్డి, జావేద్, శ్రీనివాసులు, నాగన్న, శ్రీకాంత్ గౌడ్, డా. సత్యబాబు, డా, కృష్ణనాయక్,డా. ఈశ్వర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందని ప్రతి విద్యార్థి చదువుకునే విధంగా గురుకులాలు,ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పించి విద్యార్థులకు కార్పొరేట్‌కు దీటుగా విద్యను అందిస్తుందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం దేశభక్తి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని దేశాయిపల్లిలో తరగతుల గదులను ప్రారంభించారు.అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ మాధవి, సర్పంచ్ రఘు, ,గాదిర్యాల్ సర్పంచ్ పెరికిటి వెంకట్రాంరెడ్డి, ఎంపిటిసి కోట్ల రాములమ్మ, ఉప సర్పంచ్ రామకృష్ణ,ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, సెక్రటరీ హాజీ గ్రామస్తులు పాల్గొన్నారు.





హన్వాడలో..

ఉత్తమ ఎంఈఓ గా రాజు నాయక్

హన్వాడ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు నేడు మహబూబ్ నగర్ లోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన విద్యా వారోత్సవాల్లో ఉత్తమ ఎంఈఓ గా హన్వాడ మండల ఎంఈఓ రాజు నాయక్ కు రాష్ట్ర మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ అవార్డును అందజేశారు ఈ సందర్భంగా ఎంఈఓ రాజు నాయక్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తన వంతు మండలంలో కృషి చేశానని రానున్న రోజుల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

విద్యాదినోత్సవం రోజు విద్యార్థులతో వెట్టిచాకిరి

- చర్చి కడిగించిన సెంటగెన్స్ ఉపాధ్యాయులు
- నోరు మెదపని విద్యాశాఖ అధికారులు



నవ తెలంగాణ- జడ్చర్ల

ఒకవైపు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా విద్యా దినోత్సవం జరుపు తుండగా మరో వైపు పాఠశాలలోని విద్యార్థులచే చర్చి కడిగించి వెట్టిచాకిరి చేయించిన సంఘటన మంగళవారం జడ్చర్ల పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు. జడ్చర్ల పట్టణంలో సెయింట్ ఆగ్నేష్ తెలుగు మీడియం స్కూల్ ఆవరణంలో ఉన్న చర్చిలోని బెంచులు తుడవడం,బూజు దులపడం పాటు చర్చను విద్యార్థులచే ఉడిపిస్తూ వెట్టి చాకిరి చేయించారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో ఘనంగా నిర్వహిస్తూ మంగళవారం విద్యా దినోత్సవం జరుపుకుంటున్న తరుణంలో అదేరోజు పాఠశాల యజమాన్యం విద్యార్థులచే ఇలాంటి పనులు చేయించడం విస్మయపరుస్తుంది. ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పట్టణవాసులకు తెలియడంతో పాఠశాల యజమన్యం నిర్వాకం పై పెదవి విరుస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల వద్ద ఆందోళనకు చేసేందుకు సిద్ధం కాగా ఇదే ఆవరణంలో మరో చోట నిర్వహిస్తున్న ఇంగ్లీషు మీడియం లో పదోవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నడుస్తుండడంతో వెనక్కి తగ్గారు. పాఠశాల యాజమాన్యం తీరుపై మండల విద్యాది కారిని మంజుల దేవిని వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామని చేతులు దులుపుకోవడం దేనికి సంకేతం ఇస్తుందో అధికారులకే తెలియాలి.

మూఢనమ్మకాల ఊబిలో ప్రజలు.. ?

నవ తెలంగాణ- అచ్చంపేట



శాస్త్ర సాంకేతిక రంగం రోజురోజుకు ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ సందర్భంలో కంప్యూటర్ యుగంలో గ్రామీణ ప్రాంత ప్రజలు నుంచి మొదలుకొని ,అక్షరాసులు ఉద్యోగస్తులు కూడా మూఢనమ్మకాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రజలను చైతన్యం చేయవలసిన ప్రభుత్వాలు మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తున్నారు. గత నెలలో జిల్లా వ్యాప్తంగా వివిధ పల్లెల్లో బొడ్రాయి పండుగలు నిర్వహించారు పేదలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగా నేడు ఆధ్యాత్మిక వేడుకలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసింది. దేవాలయాలు, మసీదులు చర్చిలు విద్యుత్ అలంకరణ చేసి ప్రత్యేక పూజలు , ప్రార్థనలు చేయాలని సూచనలు చేసింది. ప్రముఖ దేవాలయాల లో సాంస్కృతిక కార్యక్రమాలు చేయాలని దేవాదాయ శాఖ నిర్ణయించింది. మరో పక్క జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢనమ్మకాల నిర్మూల కోసం ప్రజల చైతన్య కోసం కృషి చేస్తున్నారు. పిల్లలని తీర్చిదిద్దడంలో తప్పులేదు కానీ చిన్నప్పుడే వారిని మూఢనమ్మకం వైపు నడవకుండా సాటి మనిషితో ఎలా నడుచుకోవాలి. మొక్కారిల్లి ప్రార్థన చేయడం కాదు ...ఈ అందమైన ప్రకృతిని పరిశీలించి ,పరిశీలించనివ్వండి. ప్రశ్నించడం నేర్చుకోనివ్వాలి. తప్పులను, అవినీతిని ప్రశ్నించడం నేర్పించాలి. వారిని మతం పేరుతో మూఢనమ్మకం పేరుతో కట్టడి చేయకూడదని మేధావులు సూచనలు చేస్తున్నారు. మతం వల్ల మేధస్సు వస్తుందా ....? పరిశీలించి.. ప్రశ్నించడం, అర్థం చేసుకుని విశ్లేషించడం వల్ల మేధస్సు పెరుగు తుందని జన విజ్ఞాన వేదిక మేధావులు చెప్తున్నారు. కానీ పల్లె ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసుకొని ప్రభుత్వాలు , పాలకులు మూఢ నమ్మకాలను పెంచి పోషిస్తున్నారు. ఈ సమాజాన్ని మార్చేది ఎవరు.. మానవ సమాజం ఎక్కడ ప్రయా ణం చేస్తుంది ఇలా అనేక ప్రశ్నలు మన కళ్ళ ముందు కనిపిస్తున్నాయి. నిన్నటికి నిన్న ఖమ్మం జిల్లాలో ఒక కుటుంబం శుభకార్యానికి వెళుతుండగా కుటుంబంలోని ఒక వ్యక్తి తుమ్మాడని కుటుంబసభ్యులు చితకబాదారు. అసభ్య పదజాలతో దూషించారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో విషయం బహిర్గతం అయింది. వర్షాకాలం ప్రారంభమై 15 రోజులు అవుతుంది ఇంకా వర్షాలు కురవలేదు అంటూ కర్ణాటక రాష్ట్రంలో పురోహితులు పెద్దపెద్ద వంట పాత్రలో నీళ్లు పోసుకుని పూజలు చేశారు. ఒకటి రెండు రోజుల్లో వర్షాలు వస్తాయి .నైరుతి రుతుపవనాలు స్పందించాయని హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రకటించింది. వర్షాలు రాగానే మేము పూజలు చేశాం మేఘం కరుణించింది దేవుడు కరుణించాడు వర్షాలు పడ్డాయని అంటూ ప్రచారం చేసుకోవడానికి పూజారులు పరిజ్ఞానంతో ముందుచూపుతో ఈ విధంగా ప్రవర్తించారు. అదేవిధంగా బాణమతి చేతబడి చేసి మనుషులను చంపుతున్నారని ఇబ్బందులకు గురిపెడుతున్నారని మూఢనమ్మకంతో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో ఒక వ్యక్తిని చెట్టుకు కట్టేసి మూఢనమ్మకాలతో ప్రజలు తన ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. చైతన్యం చేయవలసిన ప్రభుత్వాలు, పాలకులు మూఢనమ్మకాలను పెంచి పోషిస్తూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆధ్యాత్మిక వేడుకలు నిర్వహించడం సరైన కాదని జన విజ్ఞాన వేదిక నాయకులు మేధావులు కోరుతున్నారు.



అచ్చుతాపురంలో రైతు సంఘం నాయకుల నిరసన

నవతెలంగాణ వనపర్తి : త్రిపుర రాష్ట్రంలో రైతులు మామూలు జనాలపై బిజెపి దౌర్జన్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర తెలుగులో భాగంగా వనపర్తి జిల్లా అచ్చుతాపురం గ్రామంలో మంగళవారం రైతు సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి మామూలు జనాలపై దౌర్జన్యాలు పెరిగాయన్నారు. ఆదాని, అంబానీ బడా పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న బిజెపి ప్రభుత్వం ఈ మధ్యకాలంలో త్రిపుర రాష్ట్రంలో రైతులు, మామూలు జనాలపై దాడులు చేస్తూ వారి ఇళ్లను తగలబెడుతూ జనాలను భయభ్రాంతులకు గురి చేస్తున్న బిజెపి కార్యకర్తలను తక్షణమే అరెస్టు చేయాలన్నారు. ఇప్పటికైనా ఈ దాడులు ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, రాములు, శ్రీనివాసులు, ఆంజనేయులు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆరోగ్య పరీక్షలు

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం రోజు ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ప్రతి మంగళవారం 18 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాల మహిళలకు బిపి డయాబిట్స్ సర్వికల్ క్యాన్సర్ మరియు మహిళలకు సంబంధించిన వ్యాధులను డాక్టర్ నదియా వారిచేత వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. అవకాశాన్ని ఉమ్మడి మండలంలోని మహిళలు అందరూ సద్వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ కంప్యూటర్ ఆపరేటర్ రాఘవేంద్ర ఏఎన్ఎం, భారతి , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇండ్ల నిర్మాణం కు 10 లక్షలు ఇవ్వాలి



నవ తెలంగాణ - కొత్తకోట

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక ఇల్లు కూడా మంజూరు చేయలేదని ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తకోట మండల కేంద్రంలో జరిగిన ప్రజాసంఘాల పోరాట వేదిక కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సొంత ఇంటి స్థలం ఉన్నవాళ్ళకు ఇండ్లు కట్టుకోవడానికి మూడు లక్షలు అధిక సాయం చేస్తామని గృహ లక్ష్మీ పథకాన్ని ప్రకటించిన ప్రభుత్వం 5 లక్షలకు పెంచి అర్హులైన పేదలందరికీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. పేదలకు స్థలం కేటాయించి నిర్మాణం వ్యయం ఇవ్వాలని జిల్లాలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలని కోరారు. గతంలో కొత్తకోటలో బీడీ కార్మికులకు భూముల పట్టాలను నూట ఇరవై మందికి ఇవ్వడం జరిగిందని పట్టా పొందిన పేదలకు ఇండ్లు జాగా సరిహద్దులను నిర్ణయించి భూమిని అప్పగించాలని కోరారు. దళిత బంధు అమలు చేయాలని అభయ హస్తం డబ్బులను తిరిగి చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి నేటికీ ఒక పైసా కూడా ఇవ్వలేదని వెంటనే నిధులను విడుదల చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శివ, హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు నెల్లూరి కురుమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, చిరంజీవి,సుజాత, వనజ, కుమారి, సావిత్రి, ప్రసన్న, తస్లీం, రాధా, సువర్ణ, అనిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుంది'

కొత్తకోట : రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం కొత్తకోట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన ముమ్మళ్ళపల్లి గ్రామానికి చెందిన నాయిని ప్రవీణ్ కుమార్ ను, దేవరకద్ర నియోజకవర్గ సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ గా నూతనంగా నియమించబడిన పామపూర్ గ్రామానికి చెందిన అక్కి జనార్ధన్ గౌడ్ ను కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శాలువా కప్పి పూలమాల వేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో అంకిత భావంతో పార్టీ అభివృద్ధి పని చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ వాళ్లకు పార్టీ ఎప్పటికి అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నారోత్తం రెడ్డి, శివుడు, కావాలి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అధికారుల తనిఖీలు .

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో బుధవారం విద్యుత్ అధికారుల ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వనపర్తి విద్యుత్ శాఖ ఎస్.ఈ. నాగేంద్ర కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు .ఆత్మకూరు పట్టణంలో ఒక కోటికి పైగా విద్యుత్ బకాలు ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు.రెండు నెలల బిల్లులు చెల్లించని వినియోగదారుల సర్వీస్ కనెక్షన్ తొలగించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

నవ తెలంగాణ- ఆత్మకూరు



అమరచింత పట్టణంలో మంగళవారం కీర్తి శేషులు కే. నర్సింలు గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ మరియు కాంగ్రెస్ నాయకులుటిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ జన్మదిన సందర్భంగా పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగరాజు గౌడ్ జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు, నాయకులుకేక్ కట్ చేసి ,రక్తదానం నిర్వహించారు.కార్యక్రమంలో వనపర్తి ప్రభుత్వ వైద్యశాల వారు రక్తదాన శిబిరంనిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వాకిటి శ్రీహరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అయుబ్ ఖాన్,అమర చింత మండల అధ్యక్షులు అరుణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం ఇస్తున్న : మేఘారెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు మండల పరిధిలోని తోమాలపల్లి గ్రామంలో కొన్నిరోజుల క్రితం కడుకుంట్ల గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయాపడి తలకు బలమైన గాయాలు అయిన చింతకుటట చెన్నయ్య ఆర్థిక స్థితి గతులను మరియు ఇదే గ్రామానికి చెందిన గుడిసె అబ్దుల్లా కు పెరలసిస్ వచ్చిన కారణంగా వైద్య ఖర్చులకు ఇబ్బందిగా ఉందని గ్రామ యువకులు మేఘారెడ్డి దృష్టికి తీసుకేళ్లారు. మానవతా హృదయంతో స్పందించిన నియోజకవర్గ నేత మేఘారెడ్డి బాధితులు చింతకుంట చెన్నయ్య కు 10,000/-(పదివేలు)గుడిసె అబ్దుల్లా కు 5,000/-(ఐదువేలు) రూపాయలను నేడు గ్రామ యువకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో ముష్టి రంగన్న యాదవ్,వార్డ్ మెంబర్ రమేష్ కుమార్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ,యూత్ నాయకులు ఉమేష్ గౌడ్,ముష్టి శ్రీను, చిన్నమాసన్న శ్రీనివాసులు,బీచుపల్లి యాదవ్,హరిజన్ రాములు,పెద్ద మాసన్నవిష్ణు నాయుడు,రవి,వెంకటేష్,శాంతన్నగోవిందు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

నవ తెలంగాణ కొత్తకోట

కొత్తకోట మండలం మిరాసి పల్లీ గ్రామంలో కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ హెల్త్ క్యాంపును ప్రతి భవన నిర్మాణ కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి కృష్ణయ్య, ఉపసర్పంచ్ ఏ జీవన్ గౌడ్, గ్రామ తాపీ సంఘం అధ్యక్షుడు బాలస్వామి, గ్రామ తాపీ సంఘం సభ్యులు తెలుగు కొండన్న , దుర్గం రాముడు, హరిజన్ కొండన్న, జంగిడి శివ, ఏళ్లపు గోవిందు, కొంకలోని పల్లి కృష్ణయ్య, హరిజన్ మోహన్ , ఏళ్ళపు శ్రీను , ఉప్పరి నగేష్, మంగలి రాముడు తెలుగు మన్యేమ్, గ్రామ తాపీ సంఘం సభ్యులు హరిజన్ హనుమంత్, కర్నూల్ కొండన్న, యాద్దయ్య, హరిజన్ కురుమన్న, పెద్ద ఎత్తున తాపీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆహ్లాదకర వాతావరణంలో విద్యనందించాలి



- రాష్ట్ర వ్యవసాయం మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- నియోజకవర్గంలో పలు పాఠశాలలు దేవాలయాల ప్రారంభం
- ఘనంగా విద్యా దినోత్సవం

నవతెలంగాణ - వనపర్తి

ప్రభుత్వ పాఠశాలలకు సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులు, అధ్యాపకులకు ఆహ్లాదకర వాతావరణంలో విద్యను అభ్యసించడానికి వీలుగా మన ఉరు మన బడి మన బస్తీ మన బడి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు మండలాల్లో మంత్రి నిరంజన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి వనపర్తి జిల్లాలో మన ఊరు మన బడి కింద మొదటి విడతలో మంజూరు అయి అన్ని పనులు పూర్తి చేసుకున్న పాఠశాలలను ప్రారంభోత్సవం చేశారు. పాఠశాలల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఉదయం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బండార్ నగర్ ను ప్రారంభోత్సవం చేశారు. రు. 14.32 లక్షల వ్యయంతో ఇంగ్లీష్ మీడియం, రు. 4.92 లక్షల వ్యయం తో ఉర్దూ మీడియం పాఠశాలలకు మరుగుదొడ్లు, ప్రహరీ గోడ, విద్యుత్తు, గ్రీన్ బోర్డ్, డ్యూయల్ డెస్క్, తాగు నీరు వంటి అన్ని మౌలిక వసతులు మన ఊరు మన బడి కార్యక్రమం కింద కల్పించామన్నారు. పాఠశాలల ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి ఉపాధ్యాయునిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. మంత్రి వర్యులు ఉర్దూ లో సైతం గ్రీన్ బోర్డు పై రాసి ఉర్దూ మీడియం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పిల్లలు ప్రతి రోజు స్నానం చేసుకోవాలని, రోజు తప్పించి రోజు తలస్నానం చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులకు పనుల్లో సహాయం చేయాలని తెలిపారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ ప్రభుత్వ పాటశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం చేపట్టి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. గోపాల్ పెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇతర ప్రాంతాల నుండి వచ్చే 27 మంది విద్యార్థినులకు సింగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సైకిళ్ళు పంపిణీ చేశారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కేశంపేట, రేవల్లి మండలం లో రు. 8.89 లక్షల తో పునరుద్ధరణ చేసిన పాఠశాలను ప్రారంభోత్సవం చేశారు. రెవల్లి గ్రామ పంచాయతీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను రు. 29.57 లక్షలతో మన ఊరు మన బడి కింద మౌలిక సదుపాయాలు కల్పించగ మంత్రి ప్రారంభోత్సవం చేశారు. నాగపూర్ గ్రామం మండల పరిషత్ పాఠశాల ను రు. 25.97 లక్షలతో ఆధునికరించగ ప్రారంభోత్సవం చేశారు. పక్కనే రూ. 12 లక్షల వ్యయం తో నిర్మించిన నూతన అంగన్ వాడి భవనాన్ని, సహకార సంఘం ద్వారా నిర్మించిన వ్యాపార సముదాయాన్ని సైతం మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

వనపర్తి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల లో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్.పి.హెచ్.ఎస్ మదనాపురం లో విద్యను అభ్యసించి 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా బి శ్రీను రాయచూర్ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సంవత్సరం భాను ప్రసాద్ అనే విద్యార్థి 9.7 జిపిఎస్ సాధించడంతో అతనికి మొదటి బహుమతిగా బి. శీను 5000 రూపాయలు అందజేశారు. తెలుగు మీడియం లో మొదటిస్థానం సంపాదించిన శ్రీజ విద్యార్థినికి 3000 బీ శ్రీను తరపున అందజేశారు. గతంలో నేను ప్రకటించిన విధంగా పదో తరగతిలో ఉత్తమ



మార్పులు సంపాదించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు అందజేశారు. మన పాఠశాలకు సాయ సహకారాలు అందించిన వారికి పాఠశాల ఉపాధ్యాయులు స్థానికులు ఘనంగా సన్మానించారు.

వనపర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేవరకద్ర నియోజకవర్గం మదనాపురం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా దినోత్సవ వేడుకలను అధికారులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల ఇంచార్జి హెడ్మాస్టర్ కె వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థి దినోత్సవం మన ఊరు మనబడి కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో మదనపూర్ మండల పరిషత్ అధ్యక్షురాలు పద్మావతమ్మ మదనపూర్ గ్రామ సర్పంచ్ రామ్ నారాయణ పాఠశాల పూర్వ విద్యార్థి మహబూబ్నగర్ సీనియర్ న్యాయవాది బైరంపల్లి అశోక్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడిన, కృషిచేసిన సీనియర్ న్యాయవాది బైరంపల్లి అశోక్ గౌడ్ ను ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ ఘనంగా సన్మానించారు. అనంతరం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన భాను ప్రసాద్ అనే విద్యార్థిని, పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపుతున్న శ్రీజ అనే విద్యార్థిని మండల పరిషత్ అధ్యక్షురాలు పద్మావతమ్మ సర్పంచ్ రామనారాయణ సీనియర్ న్యాయవాది అశోక్ గౌడ్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేందర్ గౌడ్, సుదర్శన్ గౌడ్, ఫజులా ఖాన్, సత్యనారాయణ, ఇంద్రరావు, ఈశ్వర్ లాల్ పాల్గొన్నారు.

ఆత్మకూరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆవిర్భావ శతాబ్ది ఉత్సవాలలో ఆత్మకూరు ,అమర చింత, పట్టణ ,గ్రామాలలో విద్యా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పురవీధుల గుండా నిర్వహించారు. అనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ ,వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేరుస్తాం: మంత్రి

రేవల్లి : స్థలం ఉండి స్వంత ఇళ్ల లేని వారికి త్వరలో రూ. 3 లక్షల ఆర్థిక సహకారం తో పేదల సొంతింటి కల పూర్తి చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ అన్నారు. మంగళవారం విద్యా దినోత్సవ వేడుకల సందర్భంగా రేవల్లి మండలం నాగపూర్ గ్రామంలో మన ఊరు మనబడి కింద మండల ప్రాథమిక పాఠశాల (ఇంగ్లీష్ మీడియం) ను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ స్థలం ఉండి స్వంత ఇళ్ల లేని నిరుపేదలకు వచ్చే నెలలో జిల్లా యంత్రాంగం ద్వారా సర్వే నిర్వహించిన ఇళ్ల లేని వారి జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. ఇందులో అర్హులైన వారికి రూ. 3 లక్షల ఆర్థిక సహాయం తో పేదల స్వంత ఇంటి కలను సాకారం చేయబోతున్నామని తెలిపారు. అదేవిధంగా స్థలం లేని వారిని గుర్తించి ఇళ్ల స్థలాలు సైతం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో పార్టీలకతీతంగా పూర్తి పారదర్శకంగా ఇళ్ళ మంజూరు ఉంటుందని ఇందులో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండబోదని తెలియజేశారు. అదేవిధంగా ఊరి ప్రజలు తెలియక ఒక ఫైనాన్స్ లో డబ్బులు పెట్టి మోసపోయిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. పోలీస్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడటం జరిగిందని, త్వరలోనే ఎవరి డబ్బులు వారికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. జడ్పి చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి, జడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచు, అధికారులు మంత్రి వెంట పాల్గొన్నారు.

తెలంగాణ దేశంలో అగ్రగామి రాష్ట్రం : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి : తెలంగాణ భారతదేశం లోనే ఆంధ్రకాని రాష్ట్రంగా వెలుగొందుతోందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది అవతరణ ఉత్సవాలలో భాగంగా వనపర్తి కలెక్టరేట్ లో నిర్వహించిన విద్యా దినోత్సవం కార్యక్రమంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం శుభ పరిణామం అన్నారు. 'తెలంగాణను కలగన్నాం .. తెలంగాణ కోసం ఉద్యమించాం .. తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. దేశంలో ఉన్న వనరులకు అనుగుణంగా అభివృద్ధి జరగలేదన్నారు.

అన్ని వనరులు సద్వినియోగం చేసు కుంటే ప్రపంచదేశాలను శాసించే స్థితిలో ఉండేవాళ్లమని చెప్పారు. దేశాన్ని ప్రేమిస్తున్నాం కాబట్టే దేశం అనుకున్నంత వేగంగా అభివృద్ధి చెందలేదని బాధపడుతున్నామని మంత్రి తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రాధాన్యతా అంశాలుగా పెట్టుకుని పనిచేయడం మూలంగా 9 ఏళ్లలో తెలంగాణ అన్ని రంగాలలో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. జల వనరులు, పల్లె పట్టణ ప్రగతి, కరంటు, ఐటీ, పారిశ్రామికం, కరంటు వాడకం, తలసరి ఆదాయంలో తెలంగాణది అగ్రస్థానం అన్నారు. విద్యారంగంలో ప్రభుత్వ పాఠశాలలను ఉద్యమంలా బలోపేతం చేస్తున్నామన్నారు. మన ఊరు - మన బడి కార్యక్రమం కింద తొలిదశలో 7200 పాఠశాలలను పునరుద్ధరణ చేశామన్నారు. జడ్పి చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థుల్లో సృజనాత్మకత ఎంతో పెరిగిందన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు 3 విడతల్లో మన ఊరు మన బడి కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. రాబోయే కాలంలో వనపర్తి విద్యారంగ లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యం, సామర్థ్యాలను గమనించి వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులను సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తహసిల్దార్ కు వినతి

వనపర్తి : వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన నిరుపేదలతో పాటు కొత్త కాలనీలో నివాసం ఉంటున్న వారందరికీ ఇంట్లో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి తహశీల్దార్ రాజేందర్ గౌడ్ కు వ్యక్తిగత దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ గత పది ఏళ్లుగా గుడిసెలేసుకొని నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని ,ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 15 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి వెంకటయ్య, గోవిందమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రెండు కార్లు డి ఒకరికి గాయాలు

నవ తెలంగాణ-అలంపూర్

అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇమాంపురం మలుపు వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన నాగరాజు కుటుంబ సభ్యులు అలంపూర్ ఆలయ దర్శనం కోసం షిఫ్ట్ కారులో వస్తుండగా అలంపూర్ కోర్టులో విధులు నిర్వహించే ఏపిపి కార్తీక్ రాజు అలంపూర్ చౌరస్తా వైపుకియా కారులో వెళ్తున్నారు. ఇమాంపూర్ మలుపు వద్ద రెండు కార్లు ఎదురు ఎదురుగా ఢీకొన్నాయని తెలిపారు. ఈ ప్రమాదంలో షిఫ్ట్ కారులో ఉన్న పద్మక్క కు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం అలంపూర్ కు తరలించామని, ఢీకొన్న సంఘటనలో కియా కారులో మంటలు చెలరేగి దగ్ధమైనంట్లు ఎస్సై తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పట్టాలిచ్చిన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు చూపాలి : తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక

వనపర్తి : ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చిన లబ్ధిదారులకు స్థలాలు చూపాలని ,పట్టాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మీ ద్వారా ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని దళితవాడ, ఎన్.టి.ఆర్ కాలనీ లో ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు.

ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 15 లక్షలు ఇవ్వాలని పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణంతో పాటు వనపర్తి మండలంలోని గ్రామాలలో ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. పట్టాలు గతంలో ఇచ్చిన వారికి స్థలాలు చూపాలని, ఇల్లు లేని పేదలంతా వ్యక్తిగత ధరకాస్తులతో జూన్ 24 న శనివారం ఉదయం 10 గంటలకు వనపర్తి అంబేద్కర్ చౌక్ కు రావాలని ఆయన పేదలకు సూచించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ సభ్యులు డి.కురుమయ్య, గంధం గట్టయ్య, బి.కురుమయ్య. సాయిలీల, బీసన్న, ఎన్. రాములు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



వీపనగండ్ల : మండలంలో పలు అభివృద్ధి పనులకు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శంకుస్థాపన చేశారు మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో ఐదు కోట్ల వ్యయంతో శ్రీరంగాపూర్ వరకు డబల్ డోర్ బిటి నిర్మాణ పనులకు అదేవిధంగా గ్రామంలో 90 లక్షలతో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది అనంతరం రంగవరం గ్రామంలో 20 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి గ్రామంలో మొక్కలు నాటారు అనంతరం మండల కేంద్రంలో 51.74 లక్షల వ్యయంతో మన ఊరు మనబడి కార్యక్రమంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాలను భవనాన్ని ప్రారంభం చేశారు అదేవిధంగా 43 లక్షల వ్యయం తో పి హెచ్ ఎస్ బాలికల ఉన్నత పాఠశాలకు అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టారు అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు టేబుల్స్ కాంపౌండ్ వాల్ క్రీడా మైదానం వచ్చని చెట్లతో క అలా ధకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యను బోధించడం జరుగుతుందన్నారు గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, వైద్య సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు సనుకూలంగా స్పందించి ఖాళీల భర్తీ కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు అం తకుముందు ఎమ్మెల్యే పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరమ్మ ప్రతినిధులు, అధికారులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు అదేవిధంగా అధికారులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానం చేశారు కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్ రావు, తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, ఆ గ్రామాల సర్పంచ్ లు నరసింహారెడ్డి, జయసుధ యాదవ్ స్వామి, ఎద్దుల అరుణ సురేందర్ రెడ్డి ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, తాసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో కథలప్ప ఎం ఈ ఓ లక్ష్మణ్ నాయక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి పాఠశాల చైర్మన్ రామ్ చందర్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ నాయకులు ఎత్తం, బాలస్వామి అంగన్వాడి కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

461 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో మంగళవారం చేపట్టిన జోగుళాంబ గద్వాల్ జిల్లా, వనపర్తి జిల్లాల నుండి ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఎంపిక అయిన అభ్యర్థులకు వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, మంగళవారం పరిశీలించాల్సిన 500 మందికి గానూ 461 మంది అభ్యర్థులు హాజరైనట్లు వనపర్తి జిల్లా ఇంచార్జి ఎస్పీ కె. సృజన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి ఎస్పీ కే సృజన మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధిలో 20వ తేదీ నుంచి 24 వరకు చేపట్టనున్న ఎస్సై పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. 24వ తేదీ వరకు మాత్రమే అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరిఫికేషన్ కు అనుమతి ఉంటుందని ఆమె సూచించారు. అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ బోర్డ్ తెలిపిన తేదీలలో మాత్రమే అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలిస్తామని తెలిపారు. కాబట్టి అభ్యర్థులు తమకు సూచించిన పత్రాలు తీసుకొని ఆయా తేదీలలో మాత్రమే ఉదయం 07:00 గంటల నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు హాజరు కావాలని సూచించారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఈ నెల 24 వ తేది వరకు మాత్రమే ఉంటుందని తరువాత అనుమతించబడదని, ఈ విషయాన్ని అభ్యర్థులు గ్రహించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమములో ఏ. ఓ సతీశ్ కుమార్, సాయుధ దళ డి. ఎస్పీ ఇమ్మానుయేల్, సుపెరిండెంట్స్ నయీం, ఐటీ సెల్ ఎస్సై రజితతోపాటు పరిపాలన విభాగం అధికారులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఇళ్లస్థలాలు ఇచ్చేవరకు పోరాడుతాం



నవతెలంగాణ -వంగూరు

మండలంలోని డిండి చింతపల్లిలో ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు కేటాయించిన భూమిలో ఇళ్ల స్థలాలు లేని పిల్లలందరికీ ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి బాలస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం దిండి చింతపల్లిలో పేదలందరితో కలిసి ఇళ్లస్థలాల భూమిని పరిశీలించి ఇళ్లస్థలాలు లేని పేదలందరికీ ఇవ్వాలని లేని పక్షంలో పేదలందరూ గుడిసెలు వేసుకొని ఇక్కడే ఉంటారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇండ్ల స్థలాల కోసం సేకరిం చిన ఈ భూమిని ఎట్టి పరిస్థితుల్లో వదులుకోమని అది పేదలకే చెందాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాడుతాం జిల్లా స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు జగన్, వెంకటయ్య, లక్ష్మయ్య, ఎల్లయ్య, తిరుపతయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

మౌళిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ - వంగూరు

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అచ్చంపేట ఇన్‌చార్జి సతీష్ మాదిగ అన్నారు. సమస్యలతో కూడియున్న ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో విద్యాదినోత్సవమని ఉట్టి అనే సంబరాలు నిర్వహిస్తే ప్రయోజనం లేదని వారు పేర్కొన్నారు. మంగ ళవారం దిండి చింతపల్లిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు సరిపడు గదులు లేవని మూత్రశాలలు నిర్మించకుంటే పదవ తరగతి ఎదిగిన విద్యార్థులు టాయిలెట్‌కు ఎక్కడికి వెళ్లాలన్నారు. ప్రధానంగా తాగడానికి మీరు లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా పాలకులు స్థానిక ఎమ్మెల్యే దృష్టి సాధించి ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి కృషిచేసి మెరుగైన విద్యను అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్‌రెడ్డి, సందీప్, సైదులు, నవీన్‌రెడ్డి, పరమేష్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

నూతన ఎస్సైకి సన్మానం



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

స్థానిక పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్సైగా రాజు యాదవ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్సై రాజు యాదవ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, పెద్ద కార్పల్ల సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుజ్జుల పరమేష్, బీఆర్ఎస్ నాయకులు బీరం శ్రీనివాస్‌రెడ్డి, బాలస్వామి, ఖాజా, రాములు, వెంకటస్వామి, పూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: స్థానిక పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్సై గురుస్వామిని మంగళవారం మండల పార్టీ యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ యూత్ అధ్యక్షుడు ఎల్లయ్య యాదవ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు కాలూరి మల్లేష్, సీనియర్ నాయకుడు సీహెచ్. తిరుపతయ్య, గ్రామ యూత్ ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, చిన్న జంగయ్య, పర్వతాలు, బొల్లె వెంకటయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన నాయకుల అరెస్ట్



నవ తెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్రంలో గిరిజన కులానికి గిరిజన బందు ఇవ్వాలని మంగళవారం లంబాడి హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న లంబాడి హ క్కుల పోరాట సమితి రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు బాణావత్ శంకర్ నాయక్‌తో పాటు గిరిజన నాయకులను అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచికత్తు పై నాయకులను విడుదల చేశారు. లంబాడీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, ఉపాధ్యక్షుడు రఘునాయక్, కా ర్యదర్శి శ్రీనునాయక్, గిరిజన విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు రాహుల్‌నా య క్, శివనాయక్ మద్దతుగా మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు పోలే రాజు తదితరులు ఉన్నారు.

ఆలయానికి సిమెంట్ బస్తాల విరాళం..

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని అజిలాపూర్‌లో ఎస్సీ కులస్తులు నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయ నిర్మాణానికి జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు బీఆర్ఎస్ నాయకులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ 50 సిమెంట్ బస్తాల విరాళంగా ప్రకటించారు. జంగయ్యయాదవ్ యువసేన నాయకులు మంగళవారం అజి లాపూర్ పోచమ్మ దేవాలయం నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు నరేష్‌యాదవ్, వెంకటేష్, తనేష్ యాదవ్, జక్కుల మల్లేష్ యాదవ్, శ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత..



నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని బైరాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన జంగమ్మ పేరిట మంజూరైన రూ.20 వేలు, రామ చంద్రయ్యకు మంజూరైన రూ.16 వేల సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలారి నర్సింహ్మ వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నేడు మామిళ్లపల్లికి ఎమ్మెల్యే రాక

ఉప్పునుంతల: మండలం పరిధిలో మామిళ్ళపల్లి గ్రామానికి ఉదయం 10 గంట లకు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మామిళ్లపల్లి లక్ష్మీనరసింహస్వామి వద్ద పూజాలో పాల్గొంటున్నట్లు వబీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

డిజిటల్ తరగతుల ప్రారంభం

బిజినేపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలెంలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల పరిషత్ అధ్యక్షుడు శ్రీనివా స్‌గౌడ్, గ్రామ సర్పంచ్ ఎస్ఎంసీ చైర్మన్‌రాజు చేతుల మీదుగా రూ.10 లక్షల విలువచేసే మూడు డిజిటల్ ప్రారంభించారు. ఉచిత యూనిఫామ్, నోటు పుస్తకాలు అంద జేశారు. ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి వి ద్యార్థికి నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం అవసరమన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ గోవిందులావణ్య, ఎంఈవో భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రమోహన్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, సునీత పాల్గొన్నారు.

వెల్దండ: డిజిటల్ క్లాసులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని సర్పంచ్ భూపతిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం అంజయ్యతో పాటు కలిసి డిజిటల్ క్లాసులను సర్పంచ్, ఎంపీడీవోలు సయుక్తంగా ప్రారంభించారు. ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



రూ. 2 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణం ప్రారంభం



నవ తెలంగాణ -అచ్చంపేట రూరల్

మనఊరు-మన బడితో దేశంలోనే తెలంగాణ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం పదర మండల పరిధిలోని రాయలగండి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో (కేజీబీవీ) తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పాల్గొని రూ. 2 కోట్ల 5 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గతంలో ఎన్నడూ లేనివిధంగా గురుకులాలను నెలకొల్పి నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెచ్చారని పేర్కొన్నారు. విదేశీ విద్యకు రూ. 20 లక్షల రూపాయలు ఇస్తున్నారని, మన ఊరు - మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు వన్నె తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు రాంబాబునాయక్, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల సన్నద్ధతపై ప్రణాళిక తయారు చేయాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవ తెలంగాణ -కందనూరు



అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నద్ధత కార్యక్రమాలను పకడ్బందీగా పూర్తిచేయాలని, ఎన్నికల నిర్వహణ ప్రణాళిక తయారు చేసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించే బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తాసిల్దార్లను ఆదేశించారు. మంగళ వారం సాయంత్రం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, ఎస్పీ కె మనోహర్, అదనపు కలెక్టర్లు మను చౌదరి, మోతిలాల్‌లతో కలిసి తాసిల్దార్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు భారత ఎన్నికల కమిషన్ జూన్ 23న ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుందని, దీనికోసం సంపూర్ణ సమాచారంతో సిద్ధం కావాలన్నారు. ఇంటింటి సర్వే నిర్వహించి పోలింగ్ కేంద్రాల వారీగా ఉన్న ఇండ్ల సంఖ్య, సర్వే చేసిన ఇండ్లు, కొత్తగా నమోదు చేయాల్సిన ఓటర్లు, శాశ్వతంగా తొలగించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, ఓటరు కార్డులో సవరణలు మొదలగు అంశాలపై నివేదికలను ఈఆర్‌వో నెట్ ద్వారా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఓటరు జాబితానుంచి తొలగించిన ఓటర్ల వివరాలు, వారికి అందించిన నోటీసులు, తదితర పూర్తిసమాచారం సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని మూడు నియోజకవర్గంల పరిధిలో ఓటర్ల తొలగింపు జరిగినందున వాటి వివరాలను మరోసారి ధృవీకరించాలని సూచించామని, క్షేత్రస్థాయి ధృవీకరణ ప్రక్రియ పై నివేదిక తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం కళాశాలలోని 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు అవగాహన కల్పించి నూతన ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట రెవెన్యూ డివిజన్ల అధికారులు నాగలక్ష్మి, హనుమాన్‌నాయక్, పాండు నాయక్, సి సెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ, ఆయా మండలాల తాసీల్దార్‌లుపాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం..

- గజమాలతో ఘన స్వాగతం అందుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ - తిమ్మాజీపేట



తాను ఎలాంటి పొరపాటు చేయకపోయినా బెదిరించాలని ఉద్దేశంతో కేంద్రంలోని కొందరు బీజేపీ నాయకులు పంపిన ఐటీ ఈడీ లాంటి వేట కుక్కలకు తాను వెరవను తాటాకు చప్పుళ్లకు నేను భయపడేది లేదని తన ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. గత నాలుగు రోజులుగా ఎమ్మెల్యే ఆస్తులపై ఇన్కం టాక్స్ అధికారులు సోదా చేసిన విషయం తెలిసిందే. అనంతరం మొదటిసారిగా నాగర్ కర్నూల్ వస్తున్న ఎమ్మెల్యే మర్రిజనార్దన్ రెడ్డికి జిల్లా ముఖద్వారం మరికల్ నుంచి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో కారు ర్యాలీతో బీఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికారు. తిమ్మాజిపేటకు చేరుకోగానే క్రేన్ సాయంతో ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన సింహం లాంటి కేసీఆర్‌ను ఓడించలేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకా రైతులకు రైతుబంధు రైతు బీమా ఇస్తున్నందుకా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు అమలు చేస్తున్నందుకా ఎందుకు ఓడిస్తారు అంటూ ఆయన నిలదీశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తనను ప్రజల నుంచి దూరం చేయాలనుకునేవారు వాళ్ల ప్రయత్నాలు ఫలించవని తన ప్రాణం ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బై కాని శ్రీనివాస్‌యాదవ్, మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ దయాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు వెంకటస్వామి, మండల కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రజాక్ ఎంపీటీసీ లీలావతి, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కిల్లి మల్లయ్య మాజీ అధ్యక్షుడు స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హుస్సేని, కవిత, యువ నాయకులు లింగం, కొత్త వెంకటేష్, కాళ్ల రాజు, ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా విద్యా దినోత్సవం

నవతెలంగాణ- కల్వకుర్తి



పెంట్లవెల్లిలో..

కల్వకుర్తి మునిసిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని పంజుగుల గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థి దినోత్సవాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడితోపాటు గ్రామస్తులు ధార గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, వివిధ గ్రామాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామంలో ర్యాలీగా నిర్వహించి పాఠశాలలో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలను ఎంపీడీవో విజయ భాస్కర్, ఎంఈవో శంకర్‌నాయక్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, రాగి జావాను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైనటువంటి ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఆలోచించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో- ఆప్షన్ సభ్యులు అమీదు సర్పంచ్ అక్కిలావణ్య ఎల్లాగౌడ్, లాలుయాదవ్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కృష్ణ వేణి, ఉపా ధ్యాయులు తదితరులు ఉన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సర్పంచ్ సువర్ణ రామన్ గౌడ్, వైస్‌చైర్మన్ రామేశ్వరమ్మ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూపదుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యా యులు బలరామకృష్ణారావ్, ఉపాధ్యాయులు సిబ్బంది ఆయా గ్రామాల సర్పంచ్ లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా విద్యాదినోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మదిలేటి త్రివర్ణ పతాన్ని ఎగురవేశారు. అనంతరం టెస్ట్ బుక్స్ పంపిణీ ఫ్రీ నోట్ బుక్స్ పంపిణీ తర్వాత కొత్త బట్టల పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదెర్ల వెంకటేశ్వర్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ కె.మల్లయ్య హెచ్ఎంతో కలిసి డిజి టల్ టీవీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం టి మద్దిలేటి, ఉపాధ్యాయ బృందం ఎన్. పార్వతమ్మ మేరి సునీల, పి. ప్రమీల,యండి.శాహీన్ బేగం, వి.సరళా దేవి, కె.దేవయ్య, సాయి శంకర్, నందీశ్వర్,కె. వెంకటస్వామి గౌడ్ పాల్గొన్నారు.

తెలకపల్లి: చదువు ద్వారానే సమగ్ర అభివృద్ధిని సాధించవచ్చని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అభివృద్ధి పథంలోకి ప్రయాణించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఎంపీపీ కొమ్ము మధు, తాసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో జెభాస్కర్, ఎంపీటీసీలు రమేష్, లక్ష్మమ్మ ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాలాచారి, అరవిందు, గోవర్ధన్ రావు, జ్యోతి, వేదవతి, ఆనంద్ యాదవరెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కోడేరు: మండలంలోని ఆయా గ్రామాల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు స్వామి ర్యాలీ నిర్వహించి పాఠశాల దగ్గర జండా ఎగరవేశారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసి కొత్త పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. అనంతరం ప్రభుత్వం అందజేస్తున్న పోషకాహారమైన రాగి జావను విద్యార్థులకు అందించారు.

సమగ్ర విద్యాబోధన అందించాలి: ఎమ్మెల్యే



నవతెలంగాణ - తిమ్మాజిపేట

అన్నివర్గాల విద్యార్థుల కోసం సకల హంగులతో సర్వాంగ సుందరంగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మరికల్‌లోని ప్రాథమి కొన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి క్రింద 1 కోటి 29 లక్షలతో చేప ట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు, మౌలిక సదుపాయాలను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాభివృద్ధి అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం కోట్లాది నిధులు ఖర్చు చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడులు తయారు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మంచి విద్యనభ్యసించి ఉన్నత పదవులలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, సర్పంచ్ హనుమంతు, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ విద్యా కమిటీ చైర్మన్ నాగయ్య, సమగ్ర శిక్ష జిల్లా ప్లానింగ్ కో-ఆర్డినేటర్ నూరుద్దీన్ ఎంపీడీవో కరుణశ్రీ, ఎంఈఓ శ్రీనివాసులు, ఎఫ్ఎల్ ఎన్ నోడల్ అధికారి శ్రీనివాసులు పాఠశాల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ రైతు సమితి మండల అధ్యక్షుడు వెంకటస్వామి, పీఎసీఎస్ ఉపాధ్యక్షుడు రాందేవ్‌రెడ్డి జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

- ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



మన ఊరు - మన బడితో పాఠశాలలకు మహర్దశ లభించిందని ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వి ద్యాదినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మనఊరు-మనబడి కార్యక్రమంలో రూ.78 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం మధ్యాహ్న భోజన పథకం, హాస్టళ్లకు సన్నబియ్యం, ఉచిత పుస్తకాలు, రెండు జతల యూనిఫారాల పంపిణీ చేస్తూ విద్యార్థులకు వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించడంతో వందశాతం హాజరుశాతం పెరిగిందన్నారు. టీ-సాట్ తన నెట్వర్క్ ఛానళ్ల ద్వారా పాఠశాల విద్యపై దృష్టి కేంద్రీకరించి ఈ-లెర్నింగ్ ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, మండల విద్యాధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురలో ప్రజలపై బీజేపీ దాడులను ఖండించండి



నవ తెలంగాణ- కోడేరు

బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత త్రిపుర రాష్ట్రంలో ప్రజలపై, రైతులపై, సీపీఎం పార్టీ శ్రేణులపై తీవ్రమైన దాడులు చేస్తుందని ఈ దాడులను ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓట్లు వేయలేదనే అక్కసుతో కమ్యూనిస్టు కార్యకర్తలపై, రైతులపై, ప్రజలపై తీవ్రమైన దాడులు చేస్తుందని ఈ దాడులను ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా సీపీఎం కార్యకర్తల, నాయకుల ఇళ్లను లూటీ చేయడం, తగలబెట్టడం, దాడులు చేయడం బీజేపీ దుర్మార్గమైన చర్యలను ఖండించాలని ఆయన సూచించారు. దేశవ్యాప్తంగా త్రిపుర ప్రజానీకానికి సంఘీభావం ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ మాలిక్, నాయకులు బాలయ్య, పరుశురాం, బాలస్వామి, నరసింహ, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వి రవి, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాల అబివృద్ధికి కృషి



నవ తెలంగాణ -వెల్దండ

పాఠశాల అబివృద్ధికి కృషి చేస్తామని సర్పంచ్ చంద్రమ్మ, ఎంపీటీసీ చిట్టి కడురాం నాయక్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేశారు. మరుగు దొడ్లు, మూత్ర శాలలు, మంచి నీటి నిర్మాణానికి 14వ ఆర్థిక సంఘం నుంచి రూ. 3.5 లక్షల ఎంపీటీసీ నిధుల నుంచి ప్రహరీ నిర్మాణా నికిరూ రూ. 2 లక్షలు నిధులు మంజూరు చేశారన్నారు. ఈ పంచాయతీ కార్యదర్శి మురహరచారి, ఉపసర్పంచ్ ఎండీ అలీ, వార్డు సభ్యులు జహంగీర్, దానయ్య పాఠశాల ఉపాధ్యాయులు స్వామి పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ- వంగూరు

జూలై 10న ఢిల్లీలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బా లీశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న విధానంలో భాగంగా చాలీచాలని పింఛన్ డబ్బులతో కుటుంబం రోడ్డు పడుతుందని, ప్రభుత్వం వికలాంగులకు పదివేల రూపాయలు పింఛన్లు అందించి కు టుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన వికలాంగులకు ఇంటిస్థలంతోపాటు డబుల్ బెడ్రూం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యలు పరిష్కరిస్తానని హామీలు ఇచ్చి ప్రభుత్వాలు నేటికీ అమలు పరచడంలో అలసత్వం వహిస్తున్నాయని, వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని వచ్చే ఎన్నికల్లో వికలాంగులకు స్థానాలు కూడా కల్పించాలని ఆయన కోరారు. సంఘం నాయకులు బాలస్వామి, రామస్వామి, బాలయ్య, శ్రీనివాసులు, కురుమయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని మైసమ్మ పలుగుతండాకు చెందిన వర్త్యావత్ బిక్కు నాయక్ కుటుంబాన్ని మంగళవారం ఐక్యత పౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రసాద్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన రూ . 5 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశా లాలు నాయ క్, కిమ్యానాయక్, లక్ష్మణ్, రాజు, భాస్కర్, గోపాల్, గంగాధర్, మధు, రమేష్, దేవేందర్, నరసింహ ఉన్నారు.

జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జులై ఐదు నుంచి చేపట్టనున్న సమ్మెకు సంబంధించిన నోటీసులు మంగళవారం ఎంపీడీవో కార్యాలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు కేటగిరీల వారిగా వేతనాలు అందజే యాలని డిమాండ్ చేశారు. పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మహేష్, వెంకటయ్య, కృష్ణయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్స్ అందజేత

నవతెలంగాణ- కందనూలు

యూనియన్ డే సందర్భంగా జిల్లాలోని జ్ఞానేశ్వర మందిర్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి తారకనాథ్ వర్ధంతి పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని జ్ఞాన సరస్వతి ఆశ్రమంలో విద్యార్థు లకు రూ. 20వేల విలువ గల స్టడీ మెటీరియల్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఆశ్రమ నిర్వాహకులు ఆకారపు విశ్వనాథం, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

తిమ్మాజిపేట: మండలంలోని రాళ్ల చెరువు తండాలో ఉన్న యూపీఎస్ పాఠశాలలో కీర్తిశేషులు నరసింహ గౌడ్ జ్ఞాపకార్థం గ్రామ ఉపసర్పంచ్ అమృతమ్మకు మారుడు తిరుపతి గౌడ్ మంగళవారం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాతలు సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గమ్లిబాలు ఉపసర్పంచ్ అమృత మ్మ ఎస్ఎంసీ వైస్ చైర్మన్ సుజాత వార్డ్‌మెంబర్ శంకర్ ప్రధానోపా ధ్యాయు లు వి.సుధీర్ పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రఘు, జంపుల ఉషశ్రీ ం పాల్గొన్నారు.

బిజినేపల్లి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యార్థి దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ హాజరై విద్యార్థులకు పా ఠ్య పుస్తకాలు నోటు బుక్కులు, యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమా ల్లో ఎస్ఓ నాగలక్ష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నిందితుడికి.. యావజ్జీవ కారాగార శిక్ష



ధన్వాడ : భార్యను చంపిన వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష, రూ10వేల జరిమానా విధించినట్లు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తేది:09.06.2021న ఫిర్యాదు చేసిన టీ. కురుమూర్తి తండ్రి ఎల్లప్ప(62) ఉంద్యాల గ్రామం చిన్న చింతకుంట మండలానికి చెందిన వ్యక్తి తన పెద్ద కూతురైనా నీరటి సుశీల (48)ను గత 30 సంవత్సరాల క్రితం నేరస్తుడు అయినా నీరటి కృష్ణయ్య తండ్రి సౌరయ్య, ధన్వాడ కు చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేయగా .. వారికి పిల్లలు లేరు. ఒక పిల్లోడిని శివదత్తను దత్తతకు తీసుకున్నారు. నేరస్తుడు తాగుడుకు బానిసై మృతిరాలతో డబ్బుల విషయంలో గొడవపడేవాడని అదే క్రమంలో తేదీ: 08.06.2021 రాత్రి 10:30 గంటలకు గొడవ పడి మృతురాలి తలను బలంగా ఇనుప మంచానికి కొట్టగా చనిపోయింది. సుశీల తండ్రి టి. కురుమూర్తి ధన్వాడ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా అప్పటి ఎస్సై రాజేందర్ కేసు నమోదు చేయగా, అప్పటి మరికల్ సీఐ శివకుమార్ కేసు పరిశోధన చేసి నేరస్తునిపై కోర్టులో చార్జ్ షీట్ వేశారు. ఈ కేసులో అడిషనల్ పీపీ. ఎస్. మురళీకృష్ణ , 9 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా ఈ రోజు జిల్లా గౌరవ సెషన్స్ జడ్జ్ ఎంఏ రఫీ నేరస్తుడికి యావజీవ కారకార శిక్షతో పాటు రూ.10,000/వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... నిందితునికి శిక్ష పడడంలో పనిచేసిన అడిషనల్ పీపీ .మురళీకృష్ణని అప్పటి ఎస్ఐ రాజేందర్, సీఐ టీ. శివకుమార్ , ప్రస్తుత ఎస్ఐ రమేష్, సీఐ శ్రీకాంత్ రెడ్డి లను కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ బాలకృష్ణ, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ అరవింద్ లను ఎస్పీ అభినందించారు. త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

పదోన్నతితో బాధ్యత పెరుగుతుంది : ఎస్పీ



నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లాలో విధులు నిర్వర్తిస్తూ ఎస్సై నుంచి సీఐలుగా పదోన్నతి పొందిన 2009 బ్యాచ్ కి చెందిన ఇద్దరు ఎస్సైలు ఏ.రాములు, ఎం.లక్ష్మయ్యలు మంగళవారం ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్ల ను ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ సీఐ రాంక్ మూడు స్టార్లను వారికి తొడిగారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతితో పాటు మరింత బాధ్యత పెంచుతుందని అన్నారు.విధినిర్వహణలో ఎక్కడ విధులు నిర్వర్తించిన ఆరోగ్యాన్ని కాపాడు కుంటూ ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఎస్సైలుగా వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించి పదోన్నతులు పొంది అత్యంత అనుభవాన్ని సాధించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కే. సత్యనారాయణ, రమ్ లాల్,నూతన సీఐలు ఏ.రాములు, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి : కలెక్టర్



నారాయణపేట టౌన్ : 2023 24 సంవత్సరానికి హరితహారం 9వ విడతలో 15 లక్షల మొక్కలు నాటేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో 2023-24 అవన్నీ ప్లాంటేషన్ హరితహారం కార్యక్రమంలో భాగంగా అధికారులతో మాట్లాడుతూ నారాయణపేట మక్తల్ మార్గంలో అవెన్యూ ప్లాంటేషన్ నిర్వహించాలన్నారు. జక్లేర్, నర్వ నర్సరీలలో ఉన్న వేప చెట్లు, గుల్మోహారం అల్లనేరేడు చెట్లు నాటాలన్నారు.రెన్ ట్రీ, వేప వారంలోపు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. టెక్ ఉమా చెట్లు పెట్టాలన్నారు. రెండు మూడు రోజులలో గుంతలు త్రవ్వడం పూర్తి చేయాలన్నారు. ఊట్కూరులో ఫిట్టింగ్ పనులు పూర్తి చేయాలని, సింగారం గేటు నుంచి లేబర్‌ను ఎక్కువగా తీసుకొని పనులు పూర్తి చేయాలన్నారు. కోస్గిలో ఇంటికి 10 మొక్కలు చొప్పున పంపిణీ చేయాలని ఆదేశించారు. మొత్తం 35 కిలోమీటర్ల వరకు రెండు మీటర్ల దూరం చొప్పున మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం వచ్చేలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కృష్ణా దగ్గర వేరు వేరుగా మొక్కలు నాటే చర్యలు చేపట్టాలన్నారు.కూలీల చెల్లింపులు సత్వరం నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాయంక్ మిట్టల్, జిల్లా అటవీశాఖ అధికారి వీణవాణి, డీఆర్డీఓ గోపాల్, జెడ్పీ సీఈఓ జ్యోతి, డీపీఓ మురళి , ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

పార్క్ పనులు పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రం లోని బీసీ కాలనీ హైదరాబాద్ రోడ్ కు సమీపంలో ఏర్పాటు చేస్తున్న పార్క్ ను అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అధికారులతో కలిసి మంగళవారం సాయంత్రం పరిశీలించారు పార్క్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కోటి రూపాయల తో మూడు ఎకరాలలో నిర్మిస్తున్న పార్క్ పనులను పరిశీలించారు. నాణ్యత లోపించకుండా పనులను పూర్తి చేయాలన్నారు. పార్క్ లో మొక్కలు నాటాలన్నారు. అదనపు కలెక్టర్‌తో పాటు ఏడీ విజయభాస్కర్, మున్సిపల్ కమిషనర్ సునీత, ఏఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యా దినోత్సవం



ధరూర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల హరిజన్, సీపీఎస్, కుర్వవీధి పాఠశాల, జెడ్పీహైస్కూల్‌తో పాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్స వాల సందర్భంగా మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలను ఆయా పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యా యులు కలిసి గ్రామాలలో ర్యాలీ నిర్వహిస్తూ ప్రతి విద్యార్థి చదువుకోవాలని, మంచి అలవాట్లుకు దగ్గర కావాలని నినాదాలు చేస్తూ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలలో జాతీయ జెండాను ఎగురవేశారు.. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులను సన్మానించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ట్రాఫిక్ ఎస్సై

ధరూర్ : గద్వాల ఆటో డ్రైవర్లు తమ ఆటోలను నడిపే సమయంలో తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రజల మన్ననలు పొందాలని గద్వాల పట్టణ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని సీఐ కార్యాలయంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ...నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. గతంలో ఈ . చలానా ద్వారా జరిమానా విధించబడిన వాహనాలకు వీలైనంత త్వరగా జరిమానాలను చెల్లించి ఆదనపు జరిమానాకు గురికాకుండా వాహనదారులు ఈ.చలానా ను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో 50 మంది ఆటో డ్రైవర్లు,ట్రాఫిక్ సిబ్బంది బలరాం, రమేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీఐటీయూ



నారాయణపేట టౌన్ :అర్హులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు వెంకట్రామిరెడ్డి, బాల్‌రామ్ డిమాండ్ చేశారు . మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బీసీ కాలనీలో ప్రజలతో వారు మాట్లాడారు. నారాయణపేట నియోజకవర్గంలో ఎ ఒక్కరికి కూడా సర్కారు ఇల్లు ఇవ్వలేదని విమర్శిం చారు. డబుల్ బెడ్రుం ఆశలు అడియాశలుగా మిగిలిపోయాయని వాపోయారు. రోజు కూలి చేస్తూ జీవనం గడుపుతున్న పేదలకు సొంతింటి కల కలగానే మిగిలిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. జులై 3న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాకు పేదలందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు కాశప్ప మాట్లాడుతూ ఇంటి స్థలం ఉన్నవారికి ప్రభుత్వం ఇస్తామన్న మూడు లక్షల ఆర్థిక సహాయాన్ని వెంటనే ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమం బీసీ కాలనీవాసులు మల్లప్ప , వెంకటయ్య ,పుల్లయ్య ,పస్తం పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- ఘనంగా విద్యాదినోత్సవం



ఊట్కూర్‌లో..

ఊట్కూర్ : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో కోటి రెండు లక్షల వ్యయంతో మౌలిక వసతులకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి , విద్యాశాఖసెక్టోరియల్ అధికారి శ్రీనివాస్,సర్పంచ్ సూర్య ప్రకాశ్ రెడ్డి , ఉపసర్పంచ్ హిబా దుల్ రెహ్మాన్. మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, బీఆర్ఎస్ మండల నాయ కులు సుధాకర్ రెడ్డి , లక్ష్మారెడ్డి , శివరామరాజు , జమీర్ అలీ , కల్వాల్ సమీ , ప్రజాప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్య

పేద పిల్లలకు కూడా ఆంగ్ల విద్య అందించడం కోసం ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల విద్యను అందించడం తెలంగాణ ప్రభుత్వానికి సాధ్యమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని నిడుగుర్తి గ్రామ ఎంపీయూపీఎస్ పాఠశాలలో మన ఊరు మన బడి ద్వారా పాఠశాలలో కల్పించబడిన నూతన తరగతి గదులు, గ్రంథాలయ గదులను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. రూ. 7200కోట్లతో చేపట్టిన మొదటి విడతలోనే నిడుగుర్తి పాఠశాల ఎంపిక కావడం, అన్ని రకాల వసతులు అనుకున్న సమయంలోనే పూర్తి నైపు ణ్యంతో పూర్తి చేసుకొని నేడు ప్రారంభించుకోడం మన విద్యార్థులకు విద్యప్రధతగా గౌరవ ముఖ్యమంత్రి అందిస్తున్న కానుక అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి నారాయణ రెడ్డి, జెడ్పీటీసీ అశోక్ కుమార్ గౌడ్, సర్పంచ్ యశోదమ్మ, ఎంపీటీసీ సభ్యులు వీర రాఘవ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, చైర్మన్లు నర్సింహులు, మక్బూల్ ఖాన్ ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్,శ్రీనివాస్,ఆంజనేయులుతదితరులు పాల్గొన్నారు.

అదనపు గదులు ప్రారంభం..

నర్వ : రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులలో విద్యను అందించడం జరుగుతుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ దశాబ్ది వారోత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు.మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నర్వ మండల పరిధిలోని పాతర్ చెడు,పెద్ద కడుమూర్ గ్రామాల్లోని ప్రభుత్వ బడులలో నిర్మించిన నూతన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనము,ఉచిత నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, అల్పాహారం,ఇంగ్లీషుబోధన, డ్యూయల్ టెస్టులు, నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ బడులలోనే చదివించాలన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నర్వతో పాటు మండలంలోని రాయి కోడ్, రాజుపల్లి,పాత ర్చేడ్, ఉందేకొద్, జంగంరెడ్డి పల్లి, లంకాల్, రాంపూర్, యాంకీ, నాగిరెడ్డి పల్లి, పెద్ద కడ్మూర్, కల్వాల్, సీపూర్ తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. నర్వ మండలకేంద్రంలో ప్రాథమిక పాటశాల నుంచి అంబేద్కర్ కూడలీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో..జెడ్పీటీసీ గవిని జ్యోతి, ఎంపీపీ కే జయ రాములు, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మణ్, వైస్ ఎంపీపీ వీణావతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్‌లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ప్రధానోపాధ్యాయులు మల్లేష్, ఉపాధ్యా యు లు లక్ష్మణ్, రాజేష్, హరిశంకర్,సర్పంచ్ సంధ్య ఆంజ నేయులు, గ్రామస్తులు గుడిసె వెంకటయ్య, పుత్రసేన, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గట్టులో..



నర్వలో..

గట్టు : మండలంకేంద్రంతో పాటు మండలంలోని బల్గేర, మాచర్ల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ బాసుశ్యామల హనుమంత నాయుడు హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ తెలంగాణ పాటలు వివిధ కార్యక్రమాలను డాన్స్ ప్రోగ్రాం, స్కిట్ ప్రోగ్రామ్స్ తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాసుహనుమంతు నాయుడు, ఎంపీటీసీ రూపావతి కిష్టప్ప, బల్గేర మాచర్ల స్కూల్ హెడ్మాస్టర్ రంగన్న, నర్సిములు, పాఠశాల ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ సామేలు, బాసుగోపాల్, రాజు, తిమ్మారెడ్డి, డీఆర్ నాయుడు, బుగ్గన్న, రాముడు , అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్ అందజేత

విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని గట్టు మండలంలోని చాగదోణ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన జెండాను ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు విద్య వ్యవస్థ లో జరిగిన అభివృద్ధిపై పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫామ్‌ను ఎంపీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఉరుకుందు శెట్టి విద్యార్థులను ఉద్దేశించి క్రమశిక్షణ, చదవు విలువను తెలియజేశారు. పోటీ పరీక్షల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రీడింగ్ రూమ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల జెడ్పీహెచ్ఎస్ పీఎస్ హెచ్ఎం రుగ్మతుల్లా, మిట్టదొడ్డి సర్పంచ్ షఫిక్ , పంచాయతీ కార్య దర్శి రవీందర్ గౌడ్ , మాజీ సర్పంచ్ శంకరన్న ఎంపీటీసీ సునందు, బీఆర్ఎస్ నాయ కులు శివప్ప , గురన్న, కార్తీక్ గౌడ్, వడ్డే శేఖర్, వడ్డే వీరేష్ , మహేష్, సుదర్శన్, ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉండవల్లి : విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీచైర్ పర్సన్ సరిత, ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. మంగళవారం ఉండవెల్లి మండలం కల్లుగోట్ల గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో రూ.9.42 లక్షలతో పనులు చేపట్టారు.మానవపాడు మండలం మద్దూర్‌లో మన ఊరు మన బడి కింద రూ.17 లక్షలు, అమరాయ గ్రామంలో రూ. 9.14 లక్షలతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధి కారి శివప్రసాదాలు ఆయా పాఠశాలలోని ప్రధాన ఉపాధ్యా యులు ఉపాధ్యాయులు దశాబ్ద ఉత్సవాల్లో విద్యాభివృద్ధి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . విద్యార్థుల్లో స్థానికులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని ఎమ్మార్సీ భవన్ లో ఎంఈఓ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలంపూర్‌లోని న్యూ ఫ్లాట్స్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, ఎంఆర్సీ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ వెంకటేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటక ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యాభివృద్ధి కోసం విశేష కృషి చేస్తున్నారని, మన ఊరు-మనబడి ద్వారా పాఠశాలకు కావలసిన మౌళిక వసతులను కల్పిస్తున్నారని, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్నభోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు ఇస్తున్నారని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఉచిత నోట్ పుస్తకాలు, రాగిజావ అందించనున్నారని తెలిపారు. .ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగంచేసుకొని చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. పుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సాయిప్రకాశ్, సుజ్ఞానం, ఉపాధ్యాయులు స్వరాజ్ బాబు, సునిత, భారతి, రాజశేఖర్, నాగరాజు పాల్గొన్నారు.



ఉండవల్లిలో..



అలంపూర్‌లో..

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం



నర్వ : నారాయణపేట జిల్లా నర్వ మండలంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. మంగళవారం నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొండ జయరాములు అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మండలానికి సంబంధించిన అభివృద్ధి పనులపై చర్చలు జరగాల్సి ఉండగా ఏదో నామమాత్రంగా జరిగి ప్రతి నెల ఒకటే రకమైన ప్రశ్నలు జవాబులు తోనే ముగుస్తుందని పలువురు ప్రజాప్రతినిధులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, తాగునీరు, ఉపాధిహామీ, విద్యుత్, వ్యవసాయం తదితర అంశాలపై సభలో చర్చించారు. ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలను సభలో చదివి వినిపించారు. మండలంలో నాలుగు గ్రామాలు ఓడీఎఫ్ క్రింద ఎంపిక కావడం జరిగిందని ఎంపీడీవో రమేష్ కుమార్ తెలిపారు. ఈ గ్రామాలను పరిశీలించేందుకు కేంద్ర బృందం ఏ సమయంలోనైనా రావచ్చని పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో మరుగుదొడ్లను కచ్చితంగా వినియోగించుకోవాలని, ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని సూచించారు. రోడ్లపైకి మురుగునీటిని వదలకుండా తడి, పొడి చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకుని వేరువేరుగా వేయాలన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వాడుతూ బహిరంగ మలవిసర్జనను నిర్మూలించాలని అన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ వీణావతి, ఎంపీడీవో రమేష్ కుమార్, తాహసీల్దార్ రాజగణేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరా..డ్రైనేజీ నీరా..?

మల్దకల్ : మండలంలోని నాగర్‌దొడ్డి గ్రామంలో మిషన్ భగీరథ నీరు..డ్రైనేజీ నీటి కంటే అధ్వానంగా మారాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామంలో వాటర్ ట్యాంకులు శుభ్రపర్చకా దాదాపుగా 50 రోజులు అవుతుండటంతో ఆ నీరు ఒండుగా పేరుకుపోయి వాసన వెదజల్లుతుంది.ఆ నీటినే రోజు తాగుతున్నామని గ్రామ ప్రజలు వాపోయారు. నీరు కలుషితంగా వస్తున్నాయని గ్రామస్తులు ట్యాంకుల దగ్గరకు వెళ్లి పరిశీలించడంతో ట్యాంకులో మొత్తం నీరు కలుషితమైంది. దీంతో సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్తే.. అప్పుడు శుభ్రం చేస్తాం.. ఇప్పుడు కడిగిస్తా మంటూ కాలయాపన చేస్తున్నారే తప్పా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ విషయమై పలుమార్లు గ్రామ అధికారులు, మండల అధికారులు, జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోయిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. కలుషిత నీటిని తాగడంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా ఎవరికి చెప్పుకోవాలో తెలియని స్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్యాంకును శుభ్రపర్చి మంచినీటిని అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.



రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

- ఏఐపీకేఎస్ నాయకుల డిమాండ్



ఊట్కూర్ : ఖరీఫ్‌లో రైతాంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐపీకేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రమైన ఉట్కూరులో తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐపీకేఎస్ నాయకులు మల్లేష్, వెంకట్‌రెడ్డి చంద్రాములు మాట్లాడుతూ రైతులకు అవసరమైనన్ని వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని , అలాగే సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించాలన్నారు. రుణమాఫీ ఒకేసారి చేయాలన్నారు. పంటలకు మద్దతు ధర కల్పించాలని, స్వామినాదన్ సిఫారసుల ప్రకారం సమగ్ర ఖర్చులు నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు జేయాలన్నారు. నాసిరకం విత్తనాలు విక్రయించే వ్యాపారవులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.వ్యవసాయ మార్కెట్ సమస్యలను పరిష్కరించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాహసీల్దార్ తిరుపతయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ పీకే ఎస్ నాయకులు పొర్ల నరసింహ, గోవిందు, రాము , బాబులతో పాటు రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



ధన్వాడ : మధ్యాహ్నం భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని జిల్లా ఉపాధ్యక్షులు పీ. వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు బిల్లులు రాక నానావస్థ పాలవు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులను చిన్నచూపు చూస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు.పెండింగ్ బిల్లులు, కోడుగుడ్లు, గ్యాస్ సిలిండర్, యూనిఫామ్‌లతో పాటు తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల తరపున ఏఐటీయూసీ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కమల, సత్యమ్మ, భీమమ్మ , ఆంజనేయులు , కురుమూర్తి , వెంకటేష్, కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్ అందజేత



నర్వ : నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఏకరూప దుస్తులను సర్పం చ్ పీ. సంధ్య, విద్యా కమిటీ చైర్మన్ ఆర్. అయ్యన్నలు పాఠశాల ప్రధానోపా ధ్యాయు లు ఎం. మల్లేష్‌తో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మల్లేష్ మాట్లాడుతూ విద్యారంగానికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశా లలో విద్యతో పాటు, యూనిఫాం, మధ్యాహ్న భో జనం, పుస్తకాలతోపాటు అల్పాహారంగా ఉదయం రాగిజావ ను అంది స్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రభుత్వ బడుల్లోనే చదువుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.